నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
15 నవంబర్ 2023
పేజీలు 8

**పోలియో దినోత్సవం**

ప్రపంచ పోలియో దినోత్సవాన్ని అక్టోబర్ 24న నిర్వహించారు. 1852లో పోలియో వ్యాక్సిన్‌ను కనుగొన్న జోనాస్ సాల్క్ పుట్టినరోజు అక్టోబర్ 24. ఈ ఏడాది దీని థీమ్ 'ఏ హెల్తియర్ ఫ్యూచర్ ఫర్ మదర్ అండ్ చిల్డ్రన్'. అదేవిధంగా వరల్డ్ డెవలప్‌మెంట్ ఇన్ఫర్మేషన్ డే (ప్రపంచ అభివృద్ధి సమాచార దినోత్సవం)ని కూడా అక్టోబర్ 24నే నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది దీని థీమ్ 'హార్నెసింగ్ ది పవర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ టు బిల్డ్ ఏ బెటర్ వరల్డ్'.

# కరెంట్ అఫైర్స్

## దివ్యాంగుల కెఫే

భారత ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు ప్రాంగణంలో దివ్యాంగులు నిర్వహించే 'మిట్టీ కెఫే'ను ఈనెల 10న ప్రారంభించారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కెఫే ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. బార్ కౌన్సిల్ వారికి మద్దతుగా ఉండాలని ఆయన కోరారు. మిట్టీ కెఫే దేశ వ్యాప్తంగా 38 బ్రాంచీలను నిర్వహిస్తుంది. ఈ కెఫే ఆధ్వర్యంలో కరోనా సమయంలో 60 లక్షల భోజనాలు సరఫరా చేశారు.



## మ్యాక్స్‌వెల్ డబుల్ సెంచరీ

ఐసీసీ వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ మ్యాక్స్‌వెల్ అఫ్గానిస్థాన్‌తో నవంబర్ 7న జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేశాడు. 128 బంతుల్లో 201 (నాటౌట్) పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఆరో నంబర్ బ్యాటర్‌కు ఇదే అత్యధిక స్కోర్. దీంతో కపిల్‌దేవ్ (175) రికార్డు బద్దలైంది. వన్డే ప్రపంచ కప్‌లో ఇది మూడో డబుల్ సెంచరీ. క్రిస్ గేల్ (215), మార్టిన్ గప్టిల్ (237) ఇతడి కంటే ముందున్నారు. ఈ మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్-కమిన్స్ భాగస్వామ్యం 202. వన్డేల్లో ఎనిమిదో వికెట్‌కు ఇదే అత్యుత్తమం.



## రీతిక రికార్డు



భారత రెజ్లర్ రీతిక అండర్-23 ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచిన భారత తొలి క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. అమన్ సెహ్రావత్ (2022-పురుషుల విభాగం చాంపియన్) తర్వాత ఈ ఘనత సాధించిన రెండో రెజ్లర్‌గా నిలిచింది. అల్బేనియాలోని టిరానాలో జరిగిన ఈ టోర్నీలో మహిళల 76 కేజీల ఫైనల్లో రీతిక 9-2 తో కెనెడీ బ్లేడ్స్ (అమెరికా)ను ఓడించింది.

## 2+2 చర్చలు

భారత్-అమెరికా రక్షణ, విదేశాంగ మంత్రుల ఐదోవిడత '2+2 చర్చలు' నవంబర్ 10న ఢిల్లీలో జరిగాయి. (2+2 అంటే ఇరు దేశాల రక్షణ, విదేశాంగ మంత్రులు) ఈ చర్చల్లో ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా వ్యవహార శైలి, ప్రాంతీయ భద్రతా సవాళ్లు, ఉగ్రవాదం అణచివేత వంటి కీలక అంశాలపై ప్రముఖంగా చర్చించారు. అదేవిధంగా కెనడాలో ఖలిస్థానీ కార్యకలాపాలు, ఐసీసీ ప్రపంచ కప్ ఫైనల్స్ జరిగే నవంబర్ 19న ఎయిరిండియా విమానాలపై దాడులు నిర్వహిస్తామని గురుపత్వంత్ సింగ్ పన్నూ అనే ఖలిస్థానీ తీవ్రవాది విడుదల చేసిన వీడియో గురించి చర్చించారు. ఈ భేటీలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్, భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు.



## డబ్ల్యూటీఏ విజేత స్వియాటెక్

డబ్ల్యూటీఏ (ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్స్) ఫైనల్ టోర్నీలో పోలెండ్ స్టార్ ఇగా స్వియాటెక్ విజేతగా నిలిచింది. ఏక పక్షంగా సాగిన ఫైనల్‌లో 6-1, 6-0తో జెస్సికా పెగులా (అమెరికా) పై విజయం సాధించింది. ఈ విజయంతో స్వియాటెక్ నంబర్ వన్‌గా నిలిచింది. గత పదకొండు మ్యాచ్‌లలో ఈమె వరుసగా విజయం సాధించింది.



## భారతీయ సంస్థలకు పర్యావరణ ఆస్కార్



బ్రిటిష్ యువరాజు ప్రిన్స్ విలియం స్థాపించిన ఎర్త్ షాట్ బహుమతిని ఈ ఏడాది రెండు భారతీయ సంస్థలు గెలుచుకున్నాయి. ఈ బహుమతిని పర్యావరణ ఆస్కార్‌గా వ్యవహరిస్తారు. భారత్‌లో ఆహార వృథాను అరికట్టడానికి కృషి చేస్తున్న ఎస్4ఎస్ (సైన్స్ ఫర్ సొసైటీ) టెక్నాలజీస్ సంస్థతో పాటు ప్రపంచ వ్యాప్తంగా సుస్థిర వ్యవసాయాభివృద్ధికి పాటుపడుతున్న భూమిపుత్ర సంస్థకు ఈ బహుమతి లభించింది. వీటితో పాటు యాక్షన్ ఆండినా (దక్షిణాఫ్రికా), బ్యాటరీ పునర్వినియోగ ప్రాజెక్ట్ జి.ఆర్.ఎస్.టి (హాంకాంగ్), అక్రమ చేపల వేటపై పోరాడుతున్న వైల్డ్ ఎయిడ్ మెరైన్ సంస్థ (అమెరికా)లను కూడా ఈ ఎకో ఆస్కార్లు వరించాయి.

## నటుడు చంద్రమోహన్ మృతి



సినీ నటుడు చంద్రమోహన్(82) నవంబర్ 11న మరణించారు. ఆయన అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్. కృష్ణా జిల్లా పమిడిముక్కల స్వగ్రామం. భార్య జలంధర ప్రముఖ నవలా రచయిత్రి. ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన హీరో, సహాయ నటుడు, హాస్య నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళం, మలయాళంలో 900 పైగా చిత్రాల్లో నటించారు. 'రంగుల రాట్నం' (1966) చంద్రమోహన్ తొలి చిత్రం. ఆయన రెండు ఫిలింఫేర్, ఆరు నంది అవార్డులు అందుకున్నారు.

## ఏఐ సలహా సంఘంలో భారతీయులు

కృత్రిమ మేధతో వచ్చే ప్రమాదాలను నివారించి, మానవాళికి అవసరమైన సూచనలు ఇవ్వడానికి ఒక సంఘాన్ని నియమిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. ఈ సంఘంలో ముగ్గురు భారతీయ ప్రముఖ టెక్ నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ఐరాస ప్రధాన కార్యదర్శి దూత అయిన అమన్‌దీప్ సింగ్ గిల్, iSPIRT సహ వ్యవస్థాపకుడు శరద్ శర్మ, హగింగ్ ఫేస్ ఇండియా ప్రధాన పరిశోధకురాలు నాజ్నీన్ రజనీ చోటు దక్కించుకున్నారు.




# Scholarships

**Scholarship Name : Badhte Kadam Scholarship 2023-24**

**Description**: Badhte Kadam Scholarship 2023-24 aims to help high-performing students from lesser privileged backgrounds overcome financial barriers and successfully pursue their education.

**Eligibility** : Indian students who are currently pursuing general or professional graduation courses are eligible.
- Students with disabilities having a disability level of more than 40% and a valid document can also apply.
- Must have obtained at least 70% marks (60% for students with disabilities) in the previous class or board exams.
- Annual family income of the applicants should be below INR 6 lakh from all sources.

**Prizes & Rewards** : Up to INR 1,00,000
**Last Date to Apply** : 20-11-2023
**Application mode** : Online applications only
**Short Url** : www.b4s.in/namasthe/HTPF20

**Scholarship Name : Infosys STEM Stars Scholarship 2023**

**Description**: Infosys STEM Stars Scholarship 2023 is a programme launched by the Infosys Foundation to support economically disadvantaged female students in India who wish to pursue undergraduate degree programmes in STEM (Science, Technology, Engineering, Mathematics) disciplines.

**Eligibility**:
- Girl students enrolled in the first year of graduation courses in the fields of Engineering, Medical (MBBS) and other related STEM streams at institutes of repute (NIRF accredited) are eligible to apply.
- Candidates must have obtained admission into the identified colleges and completed their Class 12.
- Students must have secured a cumulative grade point average (CGPA) of 7.0 or higher and pass all of their subjects for the year.
- Applicants' must have an annual family income of less than or equal to ₹ 8,00,000.

**Prizes & Rewards:** A scholarship of up to ₹ 1,00,000 per annum to cover tuition, living expenses, study materials for the duration of the course
**Last Date to Apply:** 31-12-2023
**Application mode:** Online applications only
**Short Url:** www.b4s.in/namasthe/ISTS1

**Scholarship Name : BYPL SASHAKT Scholarship 2023-24**

**Description** : An initiative by BSES Yamuna Power Limited (BYPL) to provide financial assistance to students coming from underprivileged sections of the society to help them pursue their higher education.

**Eligibility**:
- Open for Indian nationals residing in Delhi only.
- Applicants must be studying in the final-year of the undergraduate programme (any stream) in any government institute in Delhi.
- Must have secured more than 55% marks in their last appeared examination.
- Annual family income of the applicant must not be more than ₹6,00,000 from all sources.

**Prizes & Rewards** : Up to ₹30,000
**Last Date to Apply** : 15-12-2023
**Application mode** : Online applications only
**Short Url** : www.b4s.in/namasthe/BYPL4